ఆర్‌బిఐ/2005-06/392

యుబిడి (పిసిబి) సర్క్యులర్. నం. 54/09.39.000/05-06

అన్ని ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు,

ఆర్యా/అమ్మా,

## 2006-07 సంవత్సరానికి వార్షిక విధాన నివేదిక

## ఫేయిర్‌ప్రాక్టిసెస్ కోడ్-బ్యాంకు ఛార్జీల వివరాలను ప్రదర్శించడం-యుసిబిలు

ఈ లేఖతో పాటుగా జతపరచబడిన 2007-07 సంవత్సర వార్షిక విధాన నివేదిక యొక్క 162వ పేరాగ్రాఫ్‌ను దయచేసి పరిశీలించండి.

2. ప్రస్తుత ఆదేశాలను అనుసరించి, సేవల రుసుములను నిర్ణయించే విషయాన్ని వైయక్తిక బ్యాంకుల మండలి అధికారానికే వదిలివేయడం జరిగింది. ఈ సర్వీసు ఛార్జీలను నిర్ణయించేటపుడు అవి సముచితంగాను, ఈ సర్వీసులను ఏర్పాటు చేయడానికి అయ్యే వ్యయానికి తగినట్లుగాను మరియు, తక్కువ విలువ/పరిమాణం గల లావాదేవీలను నిర్వహించే వినియోగదారులకు భారం కాకుండా ఉండే విధంగా బ్యాంకులు చూసుకోవాలి.

3. బ్యాంకులు తమపై విధిస్తున్న సర్వీసు ఛార్జీలు సహేతుకంగాను, పారదర్శకంగాను లేవని ప్రజల నుండి రిజర్వు బ్యాంకుకు అందుతున్న ఫిర్యాదుల వలన, ఈ విషయంలో బ్యాంకులు ప్రస్తుతం అనుసరిస్తున్న సంస్థాగత యంత్రాంగం సరిగా లేదని తెలుస్తున్నది. బ్యాంకింగ్ సేవలకు సంబంధించి, పారదర్శకతను పాటించడానికి విధించబడిన వివిధ సర్వీసు ఛార్జీలను ఎప్పటికప్పుడు జతపరచిన అనుబంధంలోని నిర్ణీత నమూనాలో పొందుపరచి వారివారి వెబ్‌సైట్లలో ఉంచవలసిందిగా షెడ్యూల్డ్ బ్యాంకులకు సూచించడమైనది. ప్రజలకు అందించే సేవలు/సర్వీసులను బట్టి, నిర్ణీత నమూనాను సవరించుకోవలసి ఉంటుంది.

4. ఇంకా, అన్ని ఇతర పట్టణ సహకార బ్యాంకులకు కూడా షెడ్యూల్డ్ యుసిబిలతో కూడా కలుపుకొని, అనుబంధం 2లో చూపిన ప్రత్యేక సర్వీసులకు సంబంధించి విధించే ఛార్జీలను బహిరంగంగా ప్రదర్శించవలసిందిగా సూచించడమైంది. సంబంధిత స్థానిక భాషలలో ఈ ఛార్జీల వివరాలను ప్రదర్శనకు ఉంచాలి.

5. షెడ్యూల్డ్ యుసిబిలు, ప్రస్తుతం అమలులో ఉన్న సర్వీసు ఛార్జీల వివరాలను (అనుబంధం 2) జూన్ 15, 2006 లోపుగా మాకు పంపినట్లయితే, వాటిని ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో ఉంచగలము. సర్వీసు ఛార్జీలలో చోటు చేసుకుంటున్న మార్పులను మాకు ఎప్పటికప్పుడు పంపుతూ ఉన్నట్లయితే వర్తమాన సమాచారాన్ని ప్రజలకు అందించడానికి వీలుగా ఉంటుంది.

మీ విశ్వాసపాత్రుడు

(ఎమ్.ఎస్.విశ్వనాథన్)

ఛీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌ఛార్జి

---

**2006-07 సంవత్సరానికి (ఏప్రిల్ 2006) వార్షిక విధాన నివేదిక-ఫేయిర్ ప్రాక్టిసెస్ కోడ్-బ్యాంకు ఛార్జీల హేతుబద్ధత**

162. బ్యాంకులు తమపై విధిస్తున్న సర్వీసు ఛార్జీలు సహేతుకంగాను, పారదర్శకంగాను లేవని ప్రజల నుండి రిజర్వు బ్యాంకుకు అందుతున్న ఫిర్యాదుల వలన, ఈ విషయంలో బ్యాంకులు ప్రస్తుతం అనుసరిస్తున్న సంస్థాగత యంత్రాంగం సరిగ్గా లేదని తెలుస్తున్నది. బ్యాంకింగ్ సేవలలో పారదర్శక విధానాన్ని ప్రజలకు అందించే విషయంలో ఈ దిగువ ప్రతిపాదనలను చేయడమైనది.

- రిజర్వు బ్యాంకు చే ఆమోదింపబడిన నిర్ణీత నమూనాలో వివిధ సర్వీసు ఛార్జీలకు సంబంధించిన తాజా సమాచారాన్ని వారి వారి కార్యాలయ శాఖలు/కార్యాలయాలలో ఎప్పటికప్పుడు బహిరంగంగా ప్రదర్శించడం అనేది బ్యాంకులు అత్యావశ్యకంగా చేయవలసిన పనిగా తెలియజేయడమైనది. ఈ వివరాలు రిజర్వు బ్యాంకు వెబ్‌సైట్‌లో కూడా పొందుపరచబడతాయి.

---

అనుబంధం-1

**సర్వీసు ఛార్జీలు-బ్యాంకు యొక్క వెబ్‌సైటులో ఉంచవలసిన కనీస సమాచారం**

| |
|---|
| **బ్యాంకు పేరు** |
| **సేవింగ్స్ బ్యాంకు ఖాతా - నో‌ఫ్రిల్స్ ఖాతా** |
| కనీస నిల్వ |
| కనీస నిల్వను ఖాతాలో ఉంచనందుకు విధించే చార్జీలు |
| |
| **చెక్కు సౌకర్యంతో సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు** |
| కనీస నిల్వ |
| కనీస నిల్వను ఖాతాలో ఉంచనందుకు విధించే ఛార్జీలు |
| |
| **చెక్కు సౌకర్యం లేకుండా సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు** |
| కనీస నిల్వ |
| కనీస నిల్వను ఖాతాలో ఉంచనందుకు విధించే ఛార్జీలు |
| |

| |
|---|
| **ఇతర సేవింగ్స్ బ్యాంకు ఖాతాల సదుపాయాలు** |
| నకలు నివేదిక జారీ |
| విడి చెక్కు కాగితాల జారీ |
| కనీస నిల్వ యొక్క లెక్కింపు పద్ధతి |
| |
| **అదే బ్యాంకు ద్వారా డబ్బు చెల్లించే సదుపాయాలు** |
| డిడి - జారీ |
| డిడి - రద్దు |
| డిడి - విలువను పునరుద్ధరించడం |
| పిఒ - జారీ |
| పిఒ - రద్దు |
| పిఒ - విలువ పునరుద్ధరణ |
| టిటి - జారీ |
| టిటి - రద్దు |
| టిటి - నకలు జారీ |
| టిటి - విలువ పునరుద్ధరణ |
| ఇఎఫ్టి ఛార్జీలు - ఇన్వార్డ్ |
| ఇఎఫ్టి ఛార్జీలు - అవుట్ వార్డ్ |
| ఆర్టిజి లు - అవుట్ వార్డ్ |
| ఆర్టిజి లు - ఇన్వార్డ్ |
| చెక్కుల యొక్క వసూళ్ళు |
| |
| **ఇతర బ్యాంకుల ద్వారా చెల్లింపు సదుపాయాలు** |
| డిడి - జారీ |
| డిడి - కాన్సిలేషన్ |
| డిడి - నకలు |
| డిడి - విలువ పునరుద్ధరణ |
| పిఒ - జారీ |

| |
|---|
| పిఒ - రద్దు |
| పిఒ - నకలు |
| పిఒ - విలువ పునరుద్ధరణ |
| టిటి - జారీ |
| టిటి - రద్దు |
| టిటి - నకలు |
| టిటి - విలువ పునరుద్ధరణ |
| ఇఎఫ్‌టి ఛార్జిలు - ఇన్‌వార్డ్ |
| ఇఎఫ్‌టి ఛార్జిలు - అవుట్‌వార్డ్ |
| ఆర్‌టిజిలు - అవుట్‌వార్డ్ |
| ఆర్‌టిజిలు - ఇన్‌వార్డ్ |
| చెక్కుల వసూళ్ళు |
| |
| **ఫారిన్ ఎక్స్ఛేంజి లావాదేవీలు** |
| చెల్లింపులు - అవుట్‌వార్డ్ |
| చెల్లింపులు - ఇన్‌వార్డ్ |
| టిసిలు - అమ్మకం |
| టిసిలు - నగదుగా మార్చుకోవటం |
| టిసిలు - ఫారిన్ కరెన్సీ |
| |
| **చెక్కుల వసూలు** |
| స్థానికమైనవి |
| సొ ంత బ్యాంకుల ద్వారా స్థానికేతరమైనవి |
| చెక్కుల నిరాదరణ - స్థానిక |
| చెక్కుల నిరాదరణ - స్థానికేతర - అదే బ్యాంకు ద్వారా |
| చెక్కుల నిరాదరణ - స్థానికేతర - ఇతర బ్యాంకు ద్వారా |
| |
| **చిల్లర రుణాలు** |

| |
|---|
| రుణాల ప్రాసెసింగ్ ఛార్జీలు |
| ముందస్తు చెల్లింపుకు ఛార్జీలు |
| బాకీలు లేవని ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేయడం |
| స్థోమత ధ్రువ పత్రం |
| నెలవారీ వాయిదా ఆలస్యంగా చెల్లించినందుకు ఛార్జీలు విధింపు |
| వడ్డీ చెల్లింపును ఫిక్స్‌డ్ రేటు నుండి ఫ్లోటింగ్ రేటుకు మార్చుకున్నందుకు విధించే ఛార్జీలు |
| వడ్డీ చెల్లింపును ఫ్లోటింగ్ నుండి ఫిక్స్‌డ్ రేటుకు మార్చుకున్నందుకు విధించే ఛార్జీలు |
| |
| **కార్డులు** |
| **ఎటిఎం** |
| సభ్యత్వ రుసుము |
| వార్షిక రుసుము |
| పునరుద్ధరణ ఛార్జీలు |
| ఆలస్య చెల్లింపు ఛార్జీలు |
| వడ్డీ ఛార్జీలు |
| ప్రతిస్థాపన ఛార్జీలు |
| నగదు విత్‌డ్రాయల్ |
| |
| **క్రెడిట్ కార్డులు** |
| సభ్యత్వ రుసుము |
| వార్షిక రుసుము |
| పునరుద్ధరణ ఛార్జీలు |
| ఆలస్య చెల్లింపు ఛార్జీలు |
| ప్రతిస్థాపన ఛార్జీలు |
| నగదు విత్‌డ్రాయల్ |
| |
| **డెబిట్ కార్డులు** |
| సభ్యత్వ రుసుము |

| |
|---|
| వార్షిక రుసుము |
| పునరుద్ధరణ ఛార్జీలు |
| ఆలస్య చెల్లింపు ఛార్జీలు |
| ప్రతిస్థాపన ఛార్జీలు |
| నగదు విత్‌డ్రాయల్ |
| |
| **మిస్లేనియస్** |
| నిల్వ సమాచారం |
| నిల్వ ధ్రువీకణ |
| వడ్డీ ధ్రువీకణ |
| ఖాతాను రద్దు చేయడం |
| ఫోన్స్/టెలిఫోన్/మోడెమ్‌లను వినియోగించుకోవడం |
| ఫోటో ధ్రువీకరణ |
| సంతకం ధ్రువీకరణ |
| చెల్లింపు నిలిపివేత ఛార్జీలు |
| స్తబ్ధమైన ఖాతా |
| **అనుబంధం - 2** |
| **సర్వీస్ ఛార్జీలు - బ్యాంకు ఆవరణలో ప్రకటించవలసిన కనీస సమాచారం** |
| ఎ) ఉచితంగా చేయబడే సర్వీసలు |
| బి) ఇతరాలు |
| సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో ఉంచవలసిన కనీస నిల్వలు |
| సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో కనీస నిల్వను ఉంచనందుకు విధించే విధించే చార్జీలు |
| స్థానికేతర చెక్కుల వసూలుకై విధించే ఛార్జీలు |
| డిమాండ్ డ్రాఫ్ట్ జారీ కై విధించే ఛార్జీలు |
| చెక్కు పుస్తకాల జారీకై విధించే ఛార్జీలు - ఏవైనా ఉన్నట్లయితే ఖాతా నివేదిక కై ఛార్జీలు |
| ఖాతా రద్దుకై విధించే ఛార్జీలు |
| ఎటిఎం స్థానాలలో చేసిన డిపాజిట్లు/విత్‌డ్రాయిల్స్ - ఏవైనా ఉంటే పై ఛార్జీలు |